తేది: 30.01.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు నిర్వహించే పుస్తక ప్రదర్శనను బుధవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, బెంగళూరు బసవ సమితి అధ్యక్షులు శ్రీ అరవింద జెట్టిలు ప్రారంభించారు. వర్శిటీ ప్రాంగణంలోని వేమన భవనం, వర్శిటీ సెంట్రల్ లైబ్రరీ ముందు స్టాళ్ళను ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రముఖ పబ్లిషర్లు/డిస్ట్రిబ్యూటర్లు పుస్తకాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 25 మంది పాల్గొనాల్సి ఉండగా.. 30 మంది పబ్లిషర్లు/డిస్ట్రిబ్యూటర్లు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని తమ పుస్తకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని విశ్వవిద్యాలయ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు కుప్పం పరిసర ప్రాంతాల్లోని కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనను సందర్శించాలని కోరారు. అదేవిధంగా కళాశాలల యాజమాన్యాలు సైతం విద్యార్థులను ఈ పుస్తక ప్రదర్శనకు తీసుకొచ్చి విలువైన పుస్తకాలను గూర్చి తెలిపి, వారిలో పఠనాశక్తిని పెంచి ప్రోత్సహించాలని కోరారు. ఈ పుస్తక ప్రదర్శనలో అన్ని రకాల విలువైన పుస్తకాలు లభిస్తాయని, ఇటువంటి అవకాశాన్ని తప్పక ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచలయ్య, ఆచార్యులు సుబ్బాచారి, వరదరాజులునాయుడు, నారాయణప్ప, శ్రీనివాసకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



